# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 01  సంచిక : 80  ప్రకాశం, శుక్రవారం 19-12-2025  పేజీలు : 4  వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అన్న క్యాంటీన్ కు రూ 9,350/ అంద జేత



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** పట్టణం లోని అన్న క్యాంటీన్ కు వలేటి ప్రసాదు రాణి దంపతులు తమ కుమార్తె వలేటి జాహ్నవి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మధ్యాహ్నం 275 మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేయడానికి ఒక్కో ప్లేటుకు రూ.34 లు చొప్పున రూ 9350 మున్సిపల్ కమిషనర్ అనూషకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యవేక్షణలో అన్న క్యాంటీన్ పేదలకు నిరంతరాయంగా భోజన సదుపాయాన్ని కల్పించడంఆనం దదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అన్న క్యాంటీన్ పరిశీలకురాలు గుండవరపు లక్ష్మి, మేనేజర్ సన్నీ, హరే రామ హరే కృష్ణ బాధ్యులు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ లకు అవార్డులు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్స్ , సి ఐ లతో నెల వారి నేర సమీక్ష సమావేశం గురువారం జరిగింది. పిల్లలు, మహిళలు, పోక్సో, సీనియర్ సిటియజన్ , సైబర్ నేరాలు, మోసపూరిత తదితరకేసులను డీఎస్పీ సిహెచ్ బాలసుబ్రమణ్యం బుధవారం సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ నెల 13వ తేదీ జరిగిన నేషనల్ లోక్ అదాలత్ లో మంచి ప్రతిభ కనబరచిన లింగసముద్రం పిఎస్ లు కోర్టు దయ, కందుకూరు టౌన్ ప్రసాద్ , గుడ్లూరు వెంకట్రావులకు రివార్డులు ఆయన చేతుల మీదుగా అందజేశారు .

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** దివంగత టిడిపి నేత, ముప్పవరపు వీరయ్య చౌదరి సతీమణి సుచిత్రను ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇటీవల ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ముప్పవరపు సుచిత్ర గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు. తనకు నామినేటెడ్ పదవి రావడంలో సహకరించిన ఆయనకు కృతజ్ఞతలనుతెలియజేశారు.

ఈ సందర్భంగా ముప్పవరపు వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఇంటూరి నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. సుచిత్ర వెంట టంగుటూరు మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ ఉన్నారు.

## వంట సామాగ్రి అందజేత



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని కోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల ఆశ్రమం వారునిత్యావసర వంట సామాగ్రి అవసరాన్ని కోరగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ – కందుకూరు శాఖ వారు అవసరాన్ని గ్రహించి స్టీల్ బకెట్లు, గిన్నెలు, హస్తాలు, సాంబారు గంటెలు 19 వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల ఆశ్రమం సిబ్బంది ,మానవత స్వచ్ఛంద సంస్థ కందుకూరు శాఖ చైర్మన్ ఎల్లసిరి శశిధర్ రెడ్డి,ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య, సెక్రటరీ గౌస్ మొహిద్దీన్, వైస్ చైర్మన్ కోవూరు మాలకొండయ్య,వైస్ ప్రెసిడెంట్ మంచిరాజు మురళీ, మద్దెల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎండిఓపాదర్తి. నిరంజన్ రావు పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దామ మల్లేశ్వర రావు , తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసిన ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తదితరులు



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఢిల్లీ లోని పార్లమెంట్ భవనంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహచర పార్లమెంట్ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు.

## పాఠశాలల జాబితా విడుదల




**క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి వలేటివారిపాలెం,** మండల స్థాయిలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో ఎంపిక కాబడిన పాఠశాలల జాబితా ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండలములోని ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు ,మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరఫున ధన్యవాదములనుతెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పోలు మాల్యాద్రిరెడ్డి, అద్దంకిమల్లికార్జున రావు , తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సేవా రత్న అవార్డు అందుకోనున్న ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి...



జనవరి 26/2026 రిపబ్లిక్ డే రోజున రాజస్థాన్ రాజధాని జైపూర్ నగరంలో రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్ లో ఈ అవార్డు అందుకోనున్నారు.
ఈ అవార్డు డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారి 111 అవార్డు కానున్నది.
ఈ అవార్డు వై ఎస్ ఎస్ ఆఫ్ ఇండియా వారు ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు.
డాక్టర్ షేక్ మహబూబ్ వలి వై ఎస్ ఎస్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు మరియు కరప్షన్ ఫ్రీ ఇండియా, సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ వెల్ఫేర్ సర్వీస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కోన సాగుతున్నారు. ఇ అవార్డును వలి గారికి సమాజంలో ఉత్తమ సేవలందించినందుకు ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు.

## త్వరలో ప్రకాశం జిల్లాకు CM, డిప్యూటీ CM..



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** ప్రకాశం జిల్లా పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రానున్నట్లు సమాచారం. కొత్త జిల్లా పర్యటన కోసం సీఎం చంద్రబాబు రానున్నారని, తేదీ మాత్రమే ఖరారు కావాల్సి ఉందని తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా సీఎం పర్యటన జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. డిప్యూటీ సీఎం పవన్ ఒంగోలు పర్యటన జనవరి మొదటి వారంలో ఉండే అవకాశాలున్నాయని సమాచారం. ఈ పర్యటనలు 2025లో సీఎం, 2026లో డిప్యూటీ సీఎం పర్యటనగా సాగే అవకాశం ఉంది......

## డిప్యూటీ ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన.. టిడిపి ముస్లిం నాయకులు



**పామూరు, డిసెంబర్ 18, క్రైం కౌంటర్** ఎంపీడీఓ ఆఫీస్ కు కొత్తగా వచ్చినటువంటి డిప్యుటీ ఎంపీడీఓ హాజరత్ అలీనీ పామూరు టిడిపి ముస్లిం నాయకులు షేక్ హజిగౌస్, షేక్ గౌస్ బాషా, కావేరి రసూల్, ఆర్ఆర్ రఫీ, కూటగుల్లా నాయబ్ రసూల్ , ఖాజారాంతుల్లా, మోబినా మౌలాలి,పులి నాయబా, సయ్యద్ ఖాదర్బాష, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

